సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అలింగాపురంలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు, మార్చి12 : మండలంలోని అలింగాపురంలో సీసీరోడ్డు పనులను మంగళవారం ఎంపీపీ గోపాల్ ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ.5 లక్షలు మంజూరయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలకవీడు మండలానికి ఇప్పటివరకు రూ.3 కోట్లు విడుదలయ్యాయని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మోతీలాల్ నాయక్, నరసింహారావు, రామకృష్ణ, సీతయ్య, వెంకటరామయ్య, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి పాల్గొన్నారు.

బక్కమంతులగూడెంలో..

మఠంపల్లి, మార్చి 12 : మండలంలోని బక్కమంతులగూడెంలో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి గోవిందరెడ్డి మంగళవారం ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.5లక్షలు విడుదలయ్యాయనని గోవిందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ గోల చంద్రంరెడ్డి, నాయకులు గంగసాని ఎల్లారెడ్డి, రాజమోహన్‌రెడ్డి, తిరపయ్య, నాగిరెడ్డి, లింగారెడ్డి, పిచ్చయ్య, సైదులు,జానమ్మ, గువరయ్య, అంజి, నాగిరెడ్డి, సైదా హుస్సేన్, తమర వెంకటరెడ్డి, పోశాల వీరారెడ్డి పాల్గొన్నారు.

వాసవి, వనితా క్లబ్ నూతన కార్యవర్గం

గెల్లి లక్ష్మీ ప్రసన్న

చెరుకు కవిత

నేరేడుచర్ల, మార్చి 12 : నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వనితా క్లబ్ అధ్యక్షురాలుగా గెల్లి లక్ష్మీప్రసన్న, ప్రధాన కార్యదర్శిగా చెరుకు కవిత, కోశాధికారిగా గరిణె జ్యోతి ఎన్నికైనట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ వనితా క్లబ్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సేవ లందించడానికి కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గాన్ని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గరిణె అరుణ, జిల్లా అధికారులు రాచకొండ శ్రీనివాస్‌రావు, కందిబండ వాసంతి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత అభినందించారు.

ఆత్మకూర్.ఎస్‌ను కరువు మండలంగా ప్రకటించాలి

- న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతుకూలీ సంఘం

ఆర్ఐ అంజయ్యకు వినతిపత్రం అందిస్తున్న న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు

ఆత్మకూర్.ఎస్, మార్చి 12 : ఆత్మకూర్.ఎస్‌ను కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కూసుకుంట్ల సైదులు డిమాండ్ చేశారు. తాసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నీరు లేక ఎండిపోయిన పొలాలకు ఎకరానికి రూ.30వేల నష్ట పరిహారం చెల్లించాలని, ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు అందేలా చెరువులు, కుంటలు నింపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పంటలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతుబంధు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరెడ్ల దశరథ, మండల నాయకులు డేగల వెంకటకృష్ణ, కొండేటి సంజీవరెడ్డి, అరుణోదయ జిల్లా నాయకులు బొల్లె వెంకన్న, ఇప్టూ జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క, సీతరాంరెడ్డి, మాచిరెడ్డి వీరారెడ్డి, సుదగాని వెంకన్న, బోయిని నాగయ్య, తాళ్లపల్లి లింగయ్య పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నియామకపత్రం అందజేస్తున్న అశోక్

టీఎస్‌పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఆంజనేయులు

బొడ్రాయిబజార్, మార్చి 12 : తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా వర్రె ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి మహేశ్‌లను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్‌యాదవ్ మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, త్వరలో నియోజకవర్గ, మండల స్థాయి నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిరుద్యోగ భృతి కల్పించాలని, ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉదయ్, నవీన్, శ్రావణ్, నాగరాజు, శేఖర్, సందీప్, భరత్, సూర్య, పరశురాం, వినయ్, గణేశ్, సంజయ్ పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి'

నార్కట్‌పల్లి, మార్చి 12 : ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మాండ్ర, తిరుమలగిరిలో ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ.. కూలీలు ఎండను సైతం లెక్కచేయకుండా పని చేస్తే ఆరు వారాల నుంచి బిల్లులు ఇవ్వలేదని ఆరోపించారు.వెంటనే బిల్లులను చెల్లించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బొజ్జ చినవెంకులు, చెరుకు పెద్దులు, లింగస్వామి, బుచ్చయ్య, జలమ్మ, స్వప్న, అలివేలు, ఐలమ్మ, సోమయ్య, రాములు, శైలజ, మహేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
AL 3118 IL 8X2 6100MM
(240) WB BS3
2017 MODEL TS30T0990
Deal No.AVK01775D
Cell No.9959445310
D.No.797, 1ST FLOOR
Bharath Reddy Complex, Main Road,
Kodada, Suryapet (Dist.) 508206

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | రామన్నపేట : 9182777638

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

- కలెక్టర్ వెంకట్రావ్

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట, మార్చి 12 : జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఎక్కువగా ప్రోత్సహించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన టీఎస్ ఐపాస్ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో పారిశ్రామిక రంగానికి ఎక్కువగా ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక యువతకు సర్వీస్ సెక్టార్లలో సబ్సిడీ మంజూరు చేస్తామని తెలిపారు. విశ్వకర్మ యోజనపై అవగాహన కల్పించాలి : విశ్వకర్మ యోజన పథకం అమలులో సూర్యాపేట జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. ఈ పథకంపై ప్రజల్లో ఎక్కువగా అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి వరకు 6,109 మంది దరఖాస్తులు చేసుకున్నారని, 2,808 మంది దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం సీతారాం, ఎల్‌డీఎం బాపూజీ, సురేశ్ రెడ్డి పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో మహాశివరాత్రి ఉత్సవాలు పరిపూర్ణం


స్వామి వారి త్రిశూల స్నానం కార్యక్రకమంలో పాల్గొన్న భక్తులు

సూర్యాపేట రూరల్, మార్చి 12 : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో మహా శివరాత్రి ఉత్సవాలు పరిపూర్ణమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం రాత్రి త్రిశూల స్నానం, ఏకాంత సేవ, పండిత సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొట్ల సైదులుగౌడ్, అర్చకులు పులి హరిప్రసాద్ శర్మ, మునగలేటి సంతోష్‌శర్మ, కొట్ల నందీశ్వరశర్మ, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

రేపు బెట్టెతండా ఎత్తిపోతలకు శంకుస్థాపన

హాజరుకానున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

బెట్టెతండాలో సభా స్థలిని పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మోతీలాల్

పాలకవీడు, మార్చి12 : ఈ నెల 14న మండలంలోని బెట్టెతండా లిఫ్ట్ నిర్మాణ పనులకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు ఇరిగేషన్ డీఈ అమరేందర్‌రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. బెట్టెతండాలో మూసీ నదిపై రూ.33.83 కోట్లతో లిఫ్ట్ పనులను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శంకుస్థాపన అనంతరం మంత్రులు గ్రామ శివారులో రైతులతో ఏర్పాటు చేసే సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బెట్టెతండా మాజీ సర్పంచ్ మాలోతు మోతీలాల్, నాయకులు నగేశ్, హతీరాం, శ్రీను, వినోద్ పాల్గొన్నారు.

'పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం'

నేరేడుచర్ల, మార్చి 12 : కామ్రేడ్ విక్రమ్ స్ఫూర్తితో పేదల సమస్యలపై కలిసికట్టుగా పోరాడుదామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కన్వీనర్ వాస పళ్లయ్య అన్నారు. విక్రమ్ 31 వర్ధంతి సందర్భంగా మంగళవారం నేరేడుచర్లలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం విక్రమ్ అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకులు వాస కర్నాకర్, పీఓడబ్ల్యూ నియోజకవర్గ కన్వీనర్ సత్తెమ్మ, మరియమ్మ, మల్లీశ్వరి, మాలాంబి, లక్ష్మి, పావని, కావ్య, బుచ్చమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ మృతి

మోతె, మార్చి 12 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ (96) మృతి చెందారు. మోతె మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో మంగళవారం పెద్దమ్మ మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పెద్దమ్మ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పునూతల నరసయ్య, సీపీఎం మండల కమిటీ సభ్యులు గుంటగాని యేసు, కక్కిరేణి సత్యనారాయణ, కొండ రాములు, జాన్‌వెస్లీ, రవీందర్‌రెడ్డి, హనుమంతు, గోపా, లింగమ్మ, రమేశ్ పాల్గొన్నారు.

'కొల్లు పాపయ్య ఆశయాలను సాధించాలి'

నడిగూడెం, మార్చి12 : నడిగూడెంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం కొల్లు పాపయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు 10ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చి పేద విద్యార్థులు చదువుకునే ఏర్పాట్లు చేశారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొల్లు రామారావు, నాయకులు కొల్లు శత్రుజుడు, బూత్కురు వెంకటరెడ్డి, బాణాల నాగరాజు, గడ్డం మల్లేశ్, దేవబత్తిని రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రక్తదానం శిబిరంలో పాల్గొన్న కేశవులు, దుశ్చర్ల సత్యనారాయణ

దుశ్చర్ల సమాజ కాంక్ష ఎనలేనిది

- డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు

మోతె, మార్చి 12 : ఫ్లోరోసిస్ పీడిత నల్లగొండ జిల్లాలో తాగు, సాగు నీటి కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసిన దుశ్చర్ల సత్యనారాయణ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని, ఆయన సేవలను ఎనలేనివని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డులో గల దుశ్చర్ల సత్యనారాయణ అడవిలో ఆయన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా మంగళవారం రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భగా కేశవులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మార్చి ప్రారంభంలోనే కరువు ఛాయలు కనబడుతున్నాయని, అన్నదాతలు అల్లాడుతున్నారని అన్నారు. ప్రపంచ చరిత్రలో నీళ్ల కోసం పోరాడి, మానవ నిర్మిత అడవిని సృష్టించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి దుశ్చర్ల అని కొనియాడారు. ఆయన స్ఫూర్తి తాము సమాజ సేవలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, ఎస్‌బీఐ మేనేజర్ సుమన్, ఏఎస్ఐ సత్యనారాయణ, మేకల క్షహరి, శ్రీనివాస్, సాయి, జగదీశ్, జిల్లా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అశోక్, ప్రసన్న, అన్వేశ్, రాజ్ కుమార్, సయ్యద్‌అజ్మత్ అలీ పాల్గొన్నారు.

భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ

మేళ్లచెర్వు, మార్చి 12 : మేళ్లచెర్వు రెవెన్యూ పరిధిలోని భూదాన్ భూముల ఆక్రమణలపై తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఇటీవల నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. రెండు సిమెంటు పరిశ్రమలతో పాటు మరో ముగ్గురికి బోర్డు నుంచి వచ్చిన నోటీసులను స్థానిక అధికారులు అందజేసినట్లు సమాచారం. ఈ మేరకు వివరణ ఇవ్వాల్సిందిగా ఈ నెల 16న సీసీఎల్ఏ కార్యాలయంలో హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

చిలుకూరు,మార్చి12 : అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్న దీపక్‌కు చిలుకూరు గ్రామానికి చెందిన హెల్పింగ్ యాడ్స్, మెగా బ్లడ్ డొనేషన్ వారి సహకారంతో దాతలు ఇచ్చిన రూ.15,300 అందజేశారు.

ఐద్వా జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి సైదమ్మ

మహిళా హక్కులపై ఐద్వా నిరంతరం పోరాటం

బొడ్రాయిబజార్, మార్చి 12 : నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించేది ఐద్వా మాత్రమేనని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ అన్నారు. ఐద్వా ఆవిర్భావం సందర్భంగా మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దేశ నలుమూలల ఎక్కడ అన్యాయం జరిగిన మహిళలకు ఐద్వా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు మద్దెల జ్యోతి, అండం నారాయణమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ, సుజాత, కవిత, మంజుల పాల్గొన్నారు.

సూర్యాపేటలో రంజాన్ ఉపవాస దీక్ష క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం జరుపుకోవాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

సూర్యాపేట టౌన్, మార్చి 12 : రజాన్ పండుగ పవిత్రతకు, త్యాగానికి చిహ్నమని, రంజాన్ మాసం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస టైమ్ టేబుల్‌తో రియాజుద్దీన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు మానవ జీవన స్రవంతిలో భాగమై జాతీయత సంస్కృతికి అద్దం పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా సయ్యద్, కారాటే సయ్యద్, జానీ, గాలీబ్, రఫీ, ముజీబ్, నయీమ్, గౌస్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

సూర్యాపేట రూరల్, మార్చి 12 : మండల పరిధిలోని ఇమాంపేట మాజీ సర్పంచ్ పాముల ఉపేందర్ మా తృమూర్తి సైదమ్మ ఇటీవల మృతి చెందారు. మాజీ మంత్రి, ఎమ్మె ల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఇమాంపేట గ్రా మంలో మంగళవారం ఉపేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సైదమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపీటీసీ మామిడి కిరణ్ తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసిన చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు

దేవాలయ కమిటీ చైర్మన్‌గా రామచంద్రరావు

నూతనకల్, మార్చి 12 : రెండో భద్రాద్రిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల గ్రామ సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా గోరుగంటి రామచంద్రరావు, వైస్ చైర్మన్‌గా మెంచు వెంకన్న, డైరెక్టర్లుగా ఏర్పుల కోమరమల్లు, కాసం ప్రసాద్, ఇరుగు దివ్య, కాట్ల రేణుక, కొమ్ము రవీందర్ ఎన్నికైనట్లు మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మన్నెం దశరథ, నాయకులు అనంతుల శ్రీనువాస్, ఇరుగు కిరణ్, గునగంటి వెంకన్న, రఘు, సైదులు, ఉప్పులయ్య, లింగయ్య, అవిలయ్య పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసింది.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నిక

నూతనకల్; మార్చి 12 : మండల పరిధిలోని టీక్యాతండా గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా లావుడ్య చిరంజీవినాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్‌యాదవ్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో నియామక పత్రం అందించారు. నాయకులు శ్రీధర్‌నాయక్, దస్రూ నాయక్, మోహన్‌నాయక్, గంగయ్య, సికిందర్, నవీన్, పవన్ పాల్గొన్నారు.

కుష్టు నిర్ధారణ సర్వే

సర్వేను తనిఖీ చేస్తున్న సీహెచ్ఓ చరణ్

అర్వపల్లి, మార్చి 12 : ఈ నెల 12 నుంచి 24వరకు కుష్టు కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం ఉంటుందని సీహెచ్ఓ ఎల్.చరణ్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ ఆశ కార్యకర్తలు ప్రాథమిక నిర్ధారణ ద్వారా కుష్టు వ్యాధిని గుర్తించనున్నట్లు చెప్పారు. కొమ్మాల, లోయపల్లి గ్రామాల్లో ఆశ కార్యకర్తలు చేస్తున్న సర్వేను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఎల్‌హెచ్‌పీ వత్రిత, రోజా, మనీలా ఉన్నారు.

మనువాద పునరుద్ధరణ కుట్రలను ప్రతిఘటించాలి

పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప

సభలో మాట్లాడుతున్న అధ్యక్షురాలు స్వరూప

బొడ్రాయిబజార్, మార్చి 12 : మహిళలపై కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడాలని, మనువాద పునరుద్ధరణ కుట్రలను తిప్పి కొట్టాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంలో భాగంగా మంగళవారం కుడకుడలో పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా దినోత్సవాన్ని పాలకవర్గాలు పక్కదారి పట్టించడం కోసం ముగ్గుల పోటీలు, సన్మానాలు, సత్కారాలు చేస్తున్నారని, ఇది పూర్తిగా మహిళా పోరాట స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలు మరింత చైతన్యం కావాల్సిన అవసరముందని తెలిపారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, అధ్యక్షురాలు చంద్రకళ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పేర్ల నాగయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, జయమ్మ, కవిత, మంగమ్మ, పద్మ, రమణ, గౌరమ్మ, లక్ష్మి, శారద, రాధ, బాజి, కృష్ణవేణి, అనసూర్య పాల్గొన్నారు.

ప్రభుత్వాలు రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలు సరికాదు : సీపీఐ

గరిడేపల్లి, మార్చి 12 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలు సరికావని సీపీఐ మండల కార్యదర్శి పోలక వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోర్లు, బావులు ఎండిపోతున్నా ఉన్న నీటితో అష్ట కష్టాలు పడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో రేటును తగ్గించి మిల్లర్లు దారుణంగా రైతులను మోసం చేస్తున్నారన్నారు. గతంలో నల్లగొండ ఎస్పీగా ఏవీ రంగనాథ్ ఉన్నప్పుడు పోలీస్, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులను సమన్వయ పరుస్తూ రైతులకు అండగా నిలిచారని, మిర్యాలగూడ ప్రాంతంలోని ప్రతి మిల్లును పరిశీలించేలా చేశారని తెలిపారు. దాంతో రైతులు మంచి ధరకే ధాన్యం అమ్ముకునే అవకాశం కల్గిందన్నారు. తదుపరి మిల్లర్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇష్టం వచ్చిన ధరకే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఒక్క రోజులోనే క్వింటాకు రూ.200 – 300 వరకు రేటును తగ్గించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధరను అందించడంతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అన్యాయం జరుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌జీ కాలేజీ గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

రామగిరి, మార్చి 11 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు పోటీ పరీక్షలు, సబ్జెక్టు పుస్తకాలను సోమవారం ఉచితంగా అందజేశారు. అదేవిధంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థకు కూడా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ ఎంవీ గోనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయాల అభివృద్ధికి, యువత నైపుణ్యం పెంపునకు, సామాజిక సేవలు అందిస్తున్నామన్నారు. గ్రూప్స్, రైల్వే, టీఎస్‌పీఎస్‌సీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌తోపాటు వివిధ అంశాలకు చెందిన పుస్తకాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్జీ కాలేజీ గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు ఎ.దుర్గాప్రసాద్, అధ్యాపకులు తండు కృష్ణకౌండిన్య, భాగ్యలక్ష్మి, శ్రీధర్, అసిస్టెంట్ లైబ్రరీన్ మణెమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో